https://epaper.sakshi.com

క్లుప్తంగా

నేడు ఖో-ఖో జూనియర్ బాలబాలికల జిల్లా జట్ల ఎంపిక

నకరికల్లు: స్థానిక వంగా వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జూనియర్ బాలబాలికల ఖో-ఖో జట్ల ఎంపికలు ఆదివారం నిర్వహించనున్నట్లు జిల్లా ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు వీరభద్రారెడ్డి, చింతా పుల్లయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రీడాకారులు 2008 అక్టోబర్ 31 తర్వాత జన్మించిన వారై ఉండాలన్నారు. వయస్సు, ఎత్తు, బరువు కలిపి 250 పాయింట్లు మించకుండా ఉండాలన్నారు. హాజరయ్యే క్రీడాకారులు ఆధార్‌కార్డు తప్పనిసరిగా తెచ్చుకోవాలన్నారు. ఎంపికైన జట్లు సెప్టెంబర్ 13 నుంచి 15వ తేదీ వరకు ఎన్‌టీఆర్ జిల్లా కంచికచర్లలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. వివరాలకు ఫిజికల్ డైరెక్టర్ జి.ఝాన్సీరాణి 9949533234, 9866925108 నంబర్లను సంప్రదించాలన్నారు.

నేడు బేస్‌బాల్ సీనియర్ జిల్లా జట్ల ఎంపికలు

రొంపిచర్ల: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఆదివారం పల్నాడు జిల్లా బేస్‌బాల్ పురుషుల, మహిళల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా బేస్‌బాల్ కార్యదర్శి వి.వేమారెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సెలక్షన్స్‌లో పాల్గొనే క్రీడాకారులు ఒరిజినల్ ఆధార్ కార్డుతో ఆదివారం ఉదయం 9 గంటలకు రొంపిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ నెలలో పుట్టపర్తిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 7702479580 సంప్రదించాలన్నారు.

4 నుంచి పిడుగురాళ్లలో లింగంపల్లి-విజయవాడ రైలుకు హాల్టింగ్

నరసరావుపేట: గుంటూరు డివిజన్ పరిధిలోని పిడుగురాళ్ల రైల్వేస్టేషన్‌లో 12795/12796 నంబరు గల విజయవాడ-లింగంపల్లి-విజయవాడ ఎక్స్‌ప్రెస్ రైలు నిమిషం పాటు ప్రయోగాత్మక నిలుపుదల (స్టాపేజ్)ని వచ్చే నెల నాల్గవ తేదీ నుంచి అమలు చేయటం జరుగుతుందని రైల్వే అధికారి జీవీఎస్ భరత్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ స్టాపేజ్ ఆరు నెలలపాటు కొనసాగుతుందన్నారు. 12795 నెంబరు గల విజయవాడ-లింగంపల్లి ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతిరోజూ సాయంత్రం 7:08 గంటలకు పిడుగురాళ్లకు చేరుకొని 7:09 గంటలకు బయలుదేరుతుందన్నారు. 12796 లింగంపల్లి-విజయవాడ రైలు పిడుగురాళ్లకు ఉదయం 08:06 గంటలకు 08:07 గంటలకు బయలుదేరుతుందన్నారు. మిగిలిన అన్ని స్టేషన్లలో రైలు సమయాల్లో ఎటువంటి మార్పు ఉండదని పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ సవరించిన సమయాలను గమనించి, దానికి అనుగుణంగా తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలని కోరారు. ప్రయాణికులు తమ మొబైల్‌లో యాప్‌ను అప్‌డేట్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

పోలీసు కుటుంబాలకు అండగా నిలుస్తాం

జిల్లా అదనపు ఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి

సిబ్బంది కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి

నరసరావుపేట రూరల్: అమరులైన, పదవీ విరమణ చేసిన కుటుంబాలకు పోలీసు శాఖ అండగా నిలుస్తుందని జిల్లా అదనపు ఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం అదనపు ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ, అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి సంబంధించిన అంశాలపై సమీక్షించారు. ప్రభుత్వం ద్వారా ఇప్పటి వరకు అందిన వివిధ సంక్షేమ ప్రయోజనాలు, ఆర్థిక లబ్ధి, పెన్షన్, ఇతర ప్రయోజనాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా అందాల్సిన బెనిఫిట్స్, పెండింగ్‌లో ఉన్న అంశాలు, ఆయా కుటుంబాలకు సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను చర్చించారు. పోలీసు శాఖలో ఎన్నో సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రభుత్వం ద్వారా అందాల్సిన ప్రతి ప్రయోజనం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న బెనిఫిట్స్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. ఆయా సిబ్బంది కుటుంబాల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన సహాయ, సహకారాలు అందించాలని అదనపు ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్‌ఐ గోపినాథ్, సూపరింటెండెంట్ షకీలా, రవితేజ, శ్రీనివాసరావు, జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు మాణిక్యాలరావు, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

సోలార్ ఫ్యానల్ ఏర్పాటు చేసేందుకు వస్తుండగా సంఘటన

పులిగుజ్జు వెంకట్రావు(ఫైల్)

నూజెండ్ల: ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. మండల పరిధిలోని గురప్పనాయుడుపాలెంలో శనివారం ఉదయం ఈ సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నూజెండ్ల గ్రామానికి చెందిన పులిగుజ్జు వెంకట్రావు (34) వినుకొండలోని సోలార్ సొల్యూషన్స్ కంపెనీలో పనిచేస్తున్నాడు. రోజు వారి విధుల్లో భాగంగా ద్విచక్ర వాహనంపై వినుకొండ బయలుదేరాడు. గురప్పనాయుడుపాలెం గ్రామ సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వెంకట్రావును స్థానికులు తక్షణమే వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఇదే ప్రమాదంలో మరో బైకుపై ప్రయాణం చేస్తున్న భార్యాభర్తలు తీవ్రంగా గాయపడటంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వెంకట్రావు మృతితో ఎస్సీ కాలనీలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఇంటికి ఆధారమైన పెద్ద దిక్కును కోల్పోవటంతో భార్య శాంతి కుమారి, కొడుకు, కూతురు గుండెలవిసేలా విలపిస్తున్నారు. వినుకొండ ప్రభుత్వ వైద్యశాల్లో శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఎంవీ కృష్ణారావు తెలిపారు.

సౌత్ జోన్ బరిలో ఏపీ ఫ్లయింగ్ టెన్నిస్ జట్టు

రాష్ట్రజట్టు సభ్యులతో కోచ్‌లు

చిలకలూరిపేటటౌన్: ఫ్లయింగ్ టెన్నిస్ సౌత్ జోన్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రజట్టు సిద్ధమైంది. జులైలో ఆంధ్రప్రదేశ్ ఫ్లయింగ్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సౌత్ జోన్స్ చాంపియన్ షిప్ కోసం రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. జూనియర్, సబ్ జూనియర్, సీనియర్ బాలబాలికల విభాగాల్లో మొత్తం 24 మంది క్రీడాకారులు ఏపీ తరపున పోటీల్లో పాల్గొననున్నారు. తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాలో నిర్వహించనున్న సౌత్ జోన్ చాంపియన్ షిప్‌లో వీరు తమ ప్రతిభను చాటనున్నారు. బాలుర జట్టుకు యు నవీన్‌కోచ్‌గా, బాలికల జట్టుకు కె కావ్య, సాగర్‌రాణి కోచ్‌లుగా వ్యవహరించనున్నారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన వివరాలను ఫ్లయింగ్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కొల్లా సతీష్‌కుమార్, కార్యదర్శి బొంత కృపారావు, వైస్ ప్రెసిడెంట్ ఇ శ్రీకాంత్, మోడ్రన్‌సంస్థల అధినేత చేబ్రోలు మహేష్ వెల్లడించారు. సౌత్ జోన్ చాంపియన్‌షిప్‌లో క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని అసోసియేషన్ ప్రతినిధులు ఆకాంక్షించారు. పోటీల్లో రాణించి ఆంధ్రప్రదేశ్‌కు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు వారు సూచించారు.

కుడి కాలువలో పడి గీతకార్మికుడి మృతి

విజయపురిసౌత్: ఈత కల్లు గీస్తూ ప్రమాదవశాత్తూ సాగర్ కుడి కాలువలో పడి ఓ కార్మికుడు మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. మాచర్ల మండలం పశువేముల గ్రామానికి చెందిన పోచమల్ల ఏసోబు (45) సాగర్ కుడి కాలువ వద్ద ఉన్న కల్లు గీసేందుకు చెట్టు ఎక్కాడు. కల్లు గీస్తుండగా కాళ్లకు కట్టుకున్న తాడు తెగిపోవడంతో సాగర్ కుడి కాలువలో పడి నీటి ప్రవాహానికి కొట్టుకునిపోయాడు. స్థానికులు మృతదేహం కోసం గాలించగా శవమై తేలాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విజయపురిసౌత్ ఎస్‌ఐ గిరిబాబు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

శుభకార్యం వేళ విషాదం

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

మృతుడు కాకార్ల మదర్స (ఫైల్)

శావల్యాపురం: ఇల్లు శుభ్రం చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై ఓ వ్యక్తి శనివారం మృతి చెందాడు. ఎస్‌ఐ మోర్ల వెంకటేష్‌బాబు తెలిపిన వివరాలు.. మండలంలోని కారుమంచి గ్రామ బీసీ కాలనీకి చెందిన కాకర్ల మదర్స (47) మేనకోడలు ఓణీల ఫంక్షన్ ఆదివారం జరగనున్నది. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులందరూ కలిసి ఇల్లు శుభ్రం చేసున్నారు. మదర్‌సా నిచ్చెన వేసుకుని అటకపై ఉన్న సామాను సర్దుతుండగా ప్రమాదవశాత్తూ విద్యుత్ వైర్లు చేతికి తగలి షాక్‌కు గురై పైనుంచి స్పృహ తప్పి పడిపోయాడు. పక్కనే ఉన్న కుమార్తె ఫాతిమున్నీసా తండ్రిని పట్టుకొని కుటుంబ సభ్యుల సహకారంతో హుటహుటీనా నరసరావుపేట వైద్యశాలకు తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. శవ పంచనామా నిమిత్తం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు మృతదేహాన్ని తరలించినట్లు తెలిపారు.

పెద్ద దిక్కును కోల్పోవటంతో రోదనలు

రెక్కాడితే డొక్కాడిన నిరుపేద కుటుంబ కావటం భార్యాభర్తలు ఇరువురూ కష్టపడి ఇద్దరు పిల్లలను చదివిస్తున్నారు. గ్రామంలోని దుకాణాదారులకు ప్రత్యేక వాహనాల్లో నరసరావుపేట నుంచి నిత్యావసర వస్తువులు రవాణా చేసి తన కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మందు బిళ్లలు కొనుగోలు చేసి నేరుగా వృద్ధుల ఇళ్లకు వెళ్లి అందజేసి సేవ చేస్తాడు. కుటుంబానికి ఆసరాగా ఉన్న పెద్ద దిక్కును కోల్పోవటంతో శోకసముద్రంలో మునిగిపోయారు. కూమారుడు బీటెక్ రెండవ సంవత్సరం, కూతురు ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలో సత్తా చాటిన జిల్లా క్రీడాకారులు

బంగారు పతకం సాధించిన కబడ్డీ జట్టు

అమరావతి చాంప్ పోటీలో 10 పతకాలు

నరసరావుపేట ఈస్ట్: రాష్ట్రస్థాయి అమరావతి చాంపియన్‌షిప్- 2026 పోటీల్లో పల్నాడు జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. తిరుపతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పల్నాడు జిల్లా నుంచి 364 మంది క్రీడాకారులు పాల్గొన్నట్టు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి తెలిపారు. వివిధ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు మూడు బంగారు, ఏడు రజిత పతకాలు సాధించారు. పతకాలు సాధించిన వారిలో అండర్-17 బాలుర కబడ్డీ జట్టు, ఆర్చరీ రికర్వ్ విభాగంలో ఎం.మారుతి అరుష్‌రెడ్డి, అథ్లెటిక్స్ షాట్‌పుట్‌లో అహ్మద్ ఆసియా బంగారు పతకాలు సాధించారు. అలాగే అథ్లెటిక్స్‌లో కుంచాల చంద్రశేఖర్ (లాంగ్‌జంప్) రూపలిత పాత్ర (జావెలిన్ త్రో), అండర్-23 పురుషుల విభాగంలో 4''100 మీటర్లు రిలే జట్టు, బాక్సింగ్ సిహెచ్ నవ్యశ్రీ, వెయిట్‌లిఫ్టింగ్ షేక్.జహీర్. బాలికలు అండర్- 17 విభాగంలో బాస్కెట్‌బాల్, బాలుర అండర్- 17 విభాగంలో వాలీబాల్ జట్టు రజిత పతకాలు సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను, కోచ్‌లను జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి అభినందించారు.

వాహనాన్ని ఢీకొన్న పెళ్లి బృందం బస్సు

ఎనిమిది మందికి తీవ్రగాయాలు

రెంటచింతల: మండలంలోని పాలువాయి జంక్షన్ సమీపంలో నున్న వై జంక్షన్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి ఓ వాహనాన్ని పెళ్లి బృందం బస్సు బలంగా ఢీ కొట్టింది. తెలంగాణానికి చెందిన పెళ్లి బృందం బస్సు గుంటూరు నుంచి తిరిగి కల్వకుర్తికి వెళ్తుండగా రాత్రి 11.30 గంటల సమయంలో వై జంక్షన్ వద్ద ఎటు వెళ్లాల్లో తెలియని పరిస్థితిలో ఎదురుగా నాగార్జునసాగర్ నుంచి దాచేపల్లి వస్తున్న వాహనాన్ని ఢీ కొట్టింది. నాగార్జునసాగర్‌లో ఓ పాఠశాలలో సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసి గోపిశెట్టి శ్రీనివాసరావు, మేకల వెంకయ్య (వినుకొండ), కేతావత్ నాగరాజు నాయక్ (పాలువాయి), మక్కెన నరేంద్రబాబు(నరసరావుపేట), మురికపూడి రాకేష్ (పొడిమర్రు), చింతకాయల వెంకయ్య(పెదగార్లపాడు), కత్తుల దుర్గ(దేచవరం), బాణావత్ సైదానాయక్ (భట్రుపాలెం)లు వాహనంలో దాచేపల్లి వస్తున్నారు. ప్రమాదంలో వాహనం బోల్తాపడటంతో వాహనంలో ఉన్న ఎనిమిది మందికి తీవ్రగాయాలయ్యాయి. వారిని వెంటనే 108 అంబులెన్స్ వాహనంలో గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం వారిలో ఏడుగురిని శనివారం నరసరావుపేట పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి రిఫర్ చేశారు. మరో వ్యక్తిని అతని కుటుంబ సభ్యులు తీసుకువెళ్లారు. బస్సులోని వారికి ఎలాంటి తీవ్ర గాయాలు కాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు. పెళ్లి బస్సును స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

SAKSHI MEDIA GROUP
www.sakshi.com

పదవీ విరమణ శుభాకాంక్షలు

మీ కుటుంబ సభ్యులలో, మీ బంధుమిత్రులలో, మీ సహోద్యోగులలో ఎవరైనా పదవీ విరమణ చేస్తున్నారా! అయితే వారికి తీపి గుర్తుగా సాక్షి ద్వారా తెలియజేయండి పదవీ విరమణ శుభాకాంక్షలు...

సాయిలోక్ కాంప్లెక్స్
6/1, అరండల్‌పేట, గుంటూరు.

జిల్లా ప్రకటనలపై 15%
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం

మరిన్ని వివరాలకు సంప్రదించండి
9912220356, 9912225438

అప్పుల ఒత్తిడి.. ఉద్యోగి బలవన్మరణం

చిలకలూరిపేటటౌన్:అప్పుల ఒత్తిడితో అపార్టుమెంట్‌లో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణంలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం..ప్రకాశం జిల్లా సంతమాగులూరు మండలం గురిజేపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల ఏడుకొండలు(32) కుటుంబంతో ఉపాధి నిమిత్తం నాలుగేళ్ల కిందట చిలకలూరిపేట వచ్చారు. ఆర్టీసీ బస్‌స్టాండ్ వెనుక ఎన్‌వీ నారాయణపురంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్నారు. నాటి నుంచి గ్రానైట్ కంపెనీలో పనిచేస్తున్న ఏడుకొండలకు సుమారు రూ.20 లక్షల వరకు అప్పులు ఉన్నట్లు సమాచారం. తీవ్ర మనస్తాపానికి గురవుతున్న ఆయన రెండు నెలలుగా విధులకు వెళ్లడం లేదు. శనివారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందడంతో వారు అక్కడికి చేరుకున్నారు. ఏడుకొండలుకు భార్య సాగరికతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

इंडियन बैंक | ఇండియన్ బ్యాంక్ | इलाहाबाद ALLAHABAD

సత్తెనపల్లి బ్రాంచి : బస్టాండ్ దగ్గర, సత్తెనపల్లి, గుంటూరు - 522403.
Ph. No: 08641234477, 7780747602,
Email: sattenapalli@indianbank.co.in

ఈ-వేలం ద్వారా వాహనం అమ్మకం

మా ఋణగ్రహీతలకు చెందిన, క్రింద పేర్కొన్న వాహనాన్ని "ఉన్నది ఉన్నట్లుగా" ఈ-వేలం కోసం ఈ-కొటేషన్లు ఆహ్వానించబడ్డాయి. ఋణగ్రహీతలు ఋణం యొక్క ఇ.యం.ఐ. చెల్లింపులో విఫలమయ్యారు; బ్యాంక్ వాహనాన్ని స్వాధీనం చేసుకుని, క్రింద పేర్కొన్న తేదీన ఆన్‌లైన్ వేలం ద్వారా ఈ వాహనాన్ని విక్రయించాలని నిర్ణయించింది.

ఋణగ్రహీత పేరు & అకౌంట్ నెం.	వెహికల్ వివరాలు	రిజర్వుధర & ఇ.యం.డి.
శ్రీమతి షేక్ రేహానా పర్వీన్ A/c : 7593919120	Hypothecation of Vehicle {Maruti Suzuki Baleno Alpha 1.2 L ISS 5 MT prme celestial blue } Vehicle No: AP40AH4293	రూ. 5,00,000/- & రూ. 50,000/-

ఈ-వేలం తేది & సమయం : ది. 16-09-2026 ఉ. 10.00 గం. నుండి సా. 4.00 గం. వరకు
బిడ్ పెంపుదల మొత్తం : రూ. 5,000/- గుణిజాలలో

ఈ-వేలం నిబంధనలు మరియు షరతులు : (1) వేలం "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఉన్న స్థితిలో" అనే ప్రాతిపదికన మాత్రమే నిర్వహించబడుతుంది మరియు నిర్ణయించిన కనీస ధర కంటే తక్కువ ధరకు వాహనం విక్రయించబడదు. (2) వేలంలో గెలిచిన వ్యక్తి విక్రయ ధరలో 25% (10% + 15%) మొత్తాన్ని వెంటనే మరియు మిగిలిన మొత్తాన్ని విక్రయం జరిగిన 7 రోజులలోపు చెల్లించాలి. చెల్లింపులో విఫలమైతే, విక్రయం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం జప్తు చేయబడుతుంది (వాపసు ఇవ్వబడదు). (3) ఎటువంటి కారణాలు తెలపకుండానే వేలాన్ని రద్దు చేసే లేదా వాయిదా వేసే హక్కు బ్యాంకుకు ఉంటుంది. (4) సోమవారం నుండి శనివారం వరకు పని వేళల్లో వాహనాన్ని పరిశీలించడానికి అవకాశం ఉంటుంది. (5) ఈ-వేలంకు సంబంధించిన పూర్తి నిబంధనలు మరియు షరతుల కోసం https: //baanknet.com/eauction-psb/bidder-registration వెబ్ పోర్టల్‌ను చూడవచ్చు. అలాగే టోల్-ఫ్రీ నెంబర్: +918291220220, మెయిల్ ID: support.Baanknet@psballiance.com ద్వారా సంప్రదించవచ్చు. వాహనాలకు సంబంధించిన ఏవైనా సందేహాల కోసం **మా రికవరీ ఏజెంట్‌ను ఫోన్ నెం. 9700583376** సంప్రదించవచ్చు.

గమనిక: వాహన రిజిస్ట్రేషన్ పేరు మార్పు మరియు వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ఛార్జీలను వేలంలో గెలిచిన వ్యక్తి స్వయంగా చెల్లించాలి. వీటితో బ్యాంకుకు ఎటువంటి సంబంధం ఉండదు. యార్డ్ ఛార్జీలను కూడా బిడ్డరే భరించాలి.

తేది : 28-08-2026, ప్రదేశం : సత్తెనపల్లి — అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

నగర పాలక సంస్థ, గుంటూరు

ఆర్.సి. నెం.794994/2024/A2-I — ది.29-08-2026

బహిరంగ వేలము నోటీసు

గుంటూరు నగర పాలక సంస్థ యాజమాన్యములోని యస్.టి.ఆర్.స్టేడియం నందు నూతనముగా నిర్మించిన భవనము మొదటి మరియు రెండవ అంతస్తులలో జిమ్ ఏర్పాటు కొరకు మరియు సదరు భవనము అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు ప్రభుత్వము జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం.92 ది.01-05-2026లోని నిబంధనల ప్రకారము 3 సంవత్సరములకు నెల అద్దె పై లీజుకు యిచ్చుటకు ది.25-06-2026, 13-07-2026, 17-07-2026న ఉదయం 11.00 గం॥ లకు నగర పాలక సంస్థ కార్యాలయములోని 2వ అంతస్తు లోని మీటింగు హాల్ నందు బహిరంగ వేలము నిర్వహించగా ఎవరు పాల్గొనియుండలేదు మరియు ది.22-07-2026 మరియు 25-07-2026 టెండర్ కం బహిరంగ వేలము మరియు ది.30-07-2026, 04-08-2026 మరియు 12-08-2026న బహిరంగ వేలం నిర్వహించిననూ ఎవరు పాల్గొనియుండలేదు.

జి.ఓ.ఎం.యస్. నెం.68 తేది.31-05-2022 లోని నిబంధనల ప్రకారం ప్రక్క షాపుల ప్రకారము అద్దె ఖరారు చేస్తూ ది.27-08-2026న బహిరంగ వేలం నిర్వహించగా ఎవరు పాల్గొనలేదు. కనుక ది.02-09-2026న తిరిగి నగర పాలక సంస్థ కార్యాలయము లోని 2వ అంతస్తు లోని మీటింగు హాల్ నందు ఉదయం 11.00లకు కమిషనరు గారిచే గాని, వారు అనుమతించిన వారితో గాని బహిరంగ వేలం నిర్వహించబడును.

సదరు అంతస్తులలో జిమ్ ను ఏర్పాటు చేయడానికి కావలసిన అన్ని రకముల ఆధునిక జిమ్ పరికరములను లీజు దారుడే సొంత ఖర్చులతో అమర్చుకొనవలెను. బహిరంగ వేలములో నెల అద్దెపై హెచ్చు పాటదారులకు మాత్రమే 2026-27 సంవత్సరము గెజిట్ లోని నిబంధనల ననుసరించి షాపులను లీజుకు కేటాయించబడును.

సీ.నెం	కాంప్లెక్స్ పేరు	అంతస్తు	షాపు కొలతలు చ.అ.	కేటగిరి	నెల అద్దె రూ.	ధరావత్తు మొత్తము (రూ.)	బ్యాంకు గ్యారంటీ /సెక్యూరిటీ డిపాజిట్టు (రూ.)	లీజు కాలము
1	యన్.టి.ఆర్. స్టేడియం షాపింగ్ కాంప్లెక్స్	FF	2267	జనరల్	99,476/-	3,00,000/-	6,00,000/-	ఉత్తర్వులు జారీ చేయు తేదీ నుండి 3 సంవత్సరములు వరకు
		SF	2267					
		Total	4534					

2026-27 సంవత్సరమునకు సంబంధించి గెజిట్ లోని నిబంధనల ప్రకారము నెల అద్దె పై బహిరంగ వేలము నిర్వహించే భవనము హెచ్చు పాటదారులు ఖరారు కాబడిన 6 నెలల అద్దెను 7 దినములలోపు నగర పాలక సంస్థ కార్యాలయమునకు డిపాజిట్ చేయవలెను.

ఇతర వివరముల కొరకు నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగము నందు కార్యాలయపు పనివేళల యందు ఎ2-I గుమస్తా గారిని సంప్రదించవలెను.

సం/- **కమిషనరు**, నగర పాలక సంస్థ గుంటూరు

హైవేపై కంకర టిప్పర్ బోల్తా

నరసరావుపేట రూరల్: కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ గుంటూరు- కర్నూలు హైవేపై బోల్తా కొట్టిన ఘటన మండలంలోని ఉప్పలపాడు సమీపంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. కంకర లోడ్‌తో ఉప్పలపాడు వైపు నుంచి నరసరావుపేట పట్టణానికి వస్తున్న లారీ వేగాన్ని నిరోధించే క్రమంలో అదుపుతప్పి రోడ్డుపైనే పల్టీ కొట్టింది. ఈ ఘటనలో ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోలేదు. డ్రైవర్‌ను స్థానికులు క్షేమంగా బయటకు తీసారు. రోడ్డుకు అడ్డుగా టిప్పర్ పడటంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. రూరల్ పోలీసులు అక్కడకు చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. కంకరను జేసీబీతో బయటకు తీసిన అనంతరం టిప్పర్‌ను నిలబెట్టి అక్కడ నుంచి తరలించారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

REAL ESTATE

■ గుంటూరు రామిరెడ్డినగర్, జూట్‌మిల్ కాలనీలో 88గ॥ డాబా ఇల్లు & జనచైతన్య సాయి అర్చున-2లో, 240 చ॥గ॥ స్థలం (చ॥గ॥10K) ✆73960 39345 [G-802728]

FLAT FOR SALE

■ తాడేపల్లి ఆశ్రమం రోడ్ NH-16 ప్రక్కన గెటేడ్ కమ్యూనిటీలో ఈస్ట్‌ఫేస్ 2BHKఫ్లాట్ 1233 SFT కబోర్డ్స్, జిమ్, స్విమ్మింగ్ పూల్ సౌకర్యాలతో 57 లక్షలకే. స్పాట్ రిజిస్ట్రేషన్✆83096 09438 [G-803080]

HOUSE FOR SALE

■ సత్తెనపల్లి టౌన్‌లో అనన్య హాస్పిటల్ పడమర వైపు కార్నర్‌లో పాత ఇల్లు 307 చ.గ. అమ్మకమునకు కలదు. Ph. No. 9440343996, 8498841957. [HA-6649]

OLD BUILDING

■ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్స్ పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥9703290782, 9700442419 [G-570]

PLOT FOR SALE

■ ప్రత్తిపాడు రోడ్ 5వమైలు, ORRకి దగ్గర గేటేడ్ కమ్యూనిటీ వెంచర్ 200 చ॥గ॥ ఈస్ట్ ఫేస్ 2 ప్లాట్ అమ్మకం రెడీ టు కన్స్‌స్ట్రక్షన్ చ॥గ॥ 12000 ✆9348771888 [G-802674]

■ తెనాలిలో 12నెలలు సులభ వాయిదాల పద్దతిలో ప్లాట్లు, బ్యాంక్ లోన్ సౌకర్యం. CRDA & RERA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్. చాలా రీజనబుల్ ధర. 9908227609 [G-143]

■ 1.25 ఎకరా మెట్ట పొలం JKC కాలేజి నుండి 6. Km దూరం గొర్లవారిపాలెం కు ఉత్తరాన ప్లాట్స్ లేఅవుట్లకు అతి దగ్గరలో ఆసక్తి గలవారు సంప్ర: 83419 41902 [G-575]

SERVICES

CHANGE OF NAME

■ I, LINGALA HASIKA RAJASREE, D/o LINGALA SREENATH REDDY, residing at D.No. 7-17-502, 1st line Gopala krishnaiah colony, Guntur have changed my name to LINGALA HASIKKHA for all future purposes vide affidavit dated 25.08.26 sworn before Notary P. Krishna Mohan Reddy, Guntur. [HA-7413]

MARRIAGE SERVICES

■ శ్రీసాయి మ్యారేజ్‌బ్యూరో & కన్సల్టెంట్స్: బోడ్డు రాయి వద్ద, మల్లవరం. రెడ్డి, కాపు కులస్తులకు వివాహములు కుదర్చబడును.ప్లాట్లు,పొలములు, అమ్మదలచిన, కొనదలచిన వారు సంప్ర॥ ఆవుల సుందర రెడ్డి ✆90323 98159, 83098 72553 [G-802727]

WANTED

■ ఉచితంగా సోలార్ ఇన్‌స్టలేషన్ కోర్సు Computer నందు 3 నెలలు వ్యవధిలో శిక్షణ ఇచ్చి జాబ్ చూపించబడును. ఫ్రీ భోజన+ వసతి. వ:18-28. అ:10th-డిగ్రీ,ITI. గుంటూరు ✆ 9133444988 [G-803082]

■ అత్యద్భుతంగా అభివృద్ధి పరుస్తున్న మా ఫామ్ ల్యాండ్ ప్రాజెక్టును మార్కెటింగ్ చేయుటకు అభ్యర్థులు కావలెను. మంచి కమీషన్+ ఇన్సెంటివ్స్+ గిఫ్ట్స్+ ఫారిన్ ట్రిప్స్ కలవు. ఒక్కసారి విజిట్ చేసి చూడండి. 0863 - 4616071 [G-156]

■ గుంటూరు లోని ప్రముఖ అపార్ట్‌మెంట్స్, విల్లాస్ కన్స్‌స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సైట్ ఇంజనీర్స్, సూపర్‌వైజర్స్ కావలెను. ✆ 96666 18459 [G-239]

■ ప్రముఖ హాస్పిటల్ గుంటూరులో అనుభవం గల మార్కెటింగ్ మేనేజర్స్, టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, ఫార్మసిస్ట్, హెల్పర్స్, క్యాంటీన్ మెయింటెనెన్స్ టీమ్ కావలెను. ✆ 95817 67888 [G-579]

■ గుంటూరు గోరంట్లలోని మెడికల్ యూనిట్ కొరకు హెవీ లైసెన్స్ గల డ్రైవర్ (26 వేలు), ల్యాబ్ టెక్నీషియన్ (24 వేలు), ఫార్మసిస్ట్ (24 వేలు) కావలెను. 9 AM - 5 PM షిఫ్ట్. ✆ 70759 15308 [G-580]

■ గుంటూరు లో ప్రముఖ సంస్థ ఈజీ లోన్స్ నందు టెలికాలర్స్(లేడీస్)కావలెను, అర్హత: ఏదైన డిగ్రీ, అనుభవానికి అనుగుణంగా జీతం + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సెల్: 9491667046, 8886600064. [G-1152]

■ Wanted Graduate with Computer and social media experience to work in Bharatiya Vidya Bhavans School at Guntur. Email: bhavansguntur@gmail.com Cell: 91245 19444 [G-157]

■ గుంటూరులోని ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, ANM-MPHW, M/F నర్సింగ్ స్టాఫ్, ఆయాలు, మార్కెటింగ్, వార్డు బాయ్స్ లోకల్ వారు కావలెను✆91334 14241 [G-802726]

■ తెనాలి లోకల్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. 12 గంటలు డ్యూటీ, జీతం: 10000/- to 12000/- ఇవ్వబడును. ✆ 9666228570, 9493648570 [G-788909]

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జీస్ గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 13000/- నుండి 16000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 20 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 91546 93478 [G-6945]

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు Junior/ Senior Accountant గా పని చేయుటకు పురుషులు కావలెను. విద్యా అర్హతలు: B.Com / M.Com, వయస్సు: 30 to 45 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 89784 80429 [G-6942]

■ Wanted Staff B.Tech/ Degree for Study Abroad Consultancy, Sal: 15k, Good Communication Skills Exp. / Freshers, Guntur. 93819 85468 [G-576]

■ Lady Telecallers Age 30+, Sal: 10000+ Incentives, Time: 10 AM - 6 PM, Guntur Local Only, Recovery Executives Freshers & Experience Age 25 + Part Time/ Full Time Commission Basis. Cont: 8121502699, 93914 29136 [G-573]

■ గుంటూరు శ్యామలనగర్‌లోని డాక్టర్ గారి ఇంట్లో పనిచేయుటకు మరియు హాస్పిటల్ నందు వాచ్‌మెన్ ఆయాగా పనిచేయుటకు భార్య భర్తలు కావలెను. ఉచిత వసతి కలదు. 9133430333, 8019559657, 9949125425 [G-172]

■ బెంజ్ మరియు ఫార్చునరు కారు నడుపుటకు అనుభవము కలిగిన డ్రైవరు గుంటూరు పట్టణములోని ఎ.టి. అగ్రహారము నందు గృహమునకు కావలెను. ✆ 9666027239 [G-235]

■ గోడౌన్ ఇంచార్జ్ మరియు షాపులో పని చేయుటకు గుమస్తా & ముఠావాళ్ళు కావలెను. గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే. సెల్: 7842345687, 8639348580 [G-3263]

■ పేరేచర్ల ప్రముఖ కంపెనీలో TATA ఇంట్రా వాహనం నడపడానికి అనుభవం ఉన్న డ్రైవర్లు కావలెను. లైసెన్స్ తప్పనిసరి. జీతం లేక కమీషన్✆8185099994,8185099996 [G-802673]

■ ప్రముఖ హౌస్ కీపింగ్ కంపెనీ నందు పని చేయుటకు ఉత్సాహవంతులైన యువకులు(Male వర్కర్స్) కావలెను. మంచిజీతం. వ:30 సం లోపు అరండల్ పేట, గుంటూరు✆7901226699 [G-802722]

■ గుంటూరు శ్రీనివాసరావుపేట ITC వద్ద వర్క్ చేయుటకు సెక్యూరిటీ సూపర్ వైజర్స్, ఎలక్ట్రీషియన్స్-21000, గార్డ్స్-16000 కావలెను(12గం॥) అ:10th.✆9100097782 [G-802623]

■ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఏజెన్సీస్, గుంటూరు వారికి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి, అనుభవం ఉన్న (TATA AC & APPI ఆటో) డ్రైవర్స్ కావలెను. అనుభవమును బట్టి జీతం 15 నుండి 20 వేల వరకు. గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. 99893 84423 [G-150]

■ సెక్యూరిటీ సూ.వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ రాజధాని తాడేపల్లిలో 12 గం డ్యూటీకి కావలెను. వ: 50 సం॥, Q: టెన్త్ P/F. రూం + భోజనం. ✆ 94903 80213, 94902 48039 [B-803426]

■ వర్క్ ఫ్రమ్ హోమ్: వర్క్ చేయుటకు ఎంప్లాయిస్ కావలెను. జీతం: 15000/- . లైఫ్‌టైమ్ జాబ్‌రోల్. క్వాలి ఫికేషన్: ఇంటర్. ✆ 90638 59368 [B-779867]

■ JOB లాంటి అవకాశం "సక్సెస్ బైనరీ ప్రొడక్ట్" డైలీ పే ఔట్, మంత్లీ రాయల్టీ, లక్షలకు మించిన ఆదాయం, ఉ. 7AM కు, రాత్రి 9PM కు "తెలుగులో జూం మీటింగ్ వినగలరు" కాల్ & వాట్సాప్ : 63001 72408, 93930 68546 [V- 3013]

■ Vishal Singh Bais Security Agency Req. 2 Ex-Servicemen Security Gunmen to work at PGCIL Chilkaluri Peta on DGR Minimum Wages C City Interested persons with Documents Ct: 9246812289/ 9246812250. [HA-19042]

■ ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటి, వంట పని చేయుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 20K. Ph: 8977639662/ 8977639663. [HA-796293]

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ. 475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ॥100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167663
7075167541

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Mon Aug 31 2026 11:23:38 GMT+0530 (India Standard Time)
Created with JUST ONE PAGE PDF